ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.06.2024 సమయం: 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు.
2. ప్రధాన ఆసుపత్రులు, వైద్య కళాశాల భవనాల మరమ్మత్తులకు సుమారు 204 కోట్ల 85 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇవ్వడంతో జూనియర్ డాక్టర్లు తమ సమ్మె విరమించారు.
3. బిఆర్ఎస్ నుంచి ఎన్నికై కాంగ్రెస్ లో చేరిన శాసనసభ్యులను అనర్హులుగా చేయాలని పిర్యాధు స్వీకరించేందుకు స్పీకర్ నుంచి స్పందన లేదని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు.
4. ఈరోజు ప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం, రవాణ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు జరిగాయి.

**LS SPEAKER**

బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. సురేష్ పోటీకి నిలబడగా ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిర్లాను అభినందిస్తూ స్పీకర్ ఆసనం వేదిక వద్దకు తీసుకెళ్లారు. అంతకుముందు , ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర 12 మంది NDA పక్ష నాయకులు ఓంబిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే

తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షం వైపు నుండి , శివసేన నాయకుడు అరవింద్ సావంత్ , ఎన్సిపికి చెందిన సుప్రియా సూలే , ఎస్పికి చెందిన ఆనంద్ భదౌరియా సురేష్కు అనుకూలంగా ప్రతిపాదన ప్రవేశపెట్టారు.

NSD

**PM-OM BIRLA:**

లోక్ సభకు రెండవ పర్యాయం స్పీకర్ గా ఎన్నికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓం బిర్లాను అభినందించారు. ఆయన ఆలోచనలు, అనుభవం వల్ల సభకు విశేషంగా లబ్ది చేకూరుతుందని మోదీ సామాజిక మాధ్యమంలో తెలిపారు.

**NSD**

**LOK SABHA:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త మంత్రి మండలి సభ్యులను ఈరోజు లోక్ సభకు పరిచయం చేశారు. స్పీకర్ ఎన్నిక అనంతరం మోదీ కేంద్ర మంత్రులు, స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రులు, ఇతర సహాయ మంత్రులను దిగువ సభకు పరిచయం చేశారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... 1975 జూన్ 25న విధించిన అత్యవసర పరిస్థితిని ఖండించారు. ఆ సందర్భంలో జరిగిన అకృత్యాలను ఎదురించి ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యతను నిర్వహించిన వారిని ప్రశంసించారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణించారు. అత్యవసర పరిస్థితి కాలంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచికంగా సభ ఒక నిమిషం మౌనం పాటించింది. అనంతరం అత్యవసర పరిస్థితిని ఖండిస్తూ... లోక్ సభ తీర్మానం ఆమోదించి వాయిదా పడింది.

**NSD**

**TJUDA:**

హైదరాబాద్ లోని ఉస్మానియా, సికింద్రాబాద్ లోని గాంధి ఆసుపత్రులు, హన్మకొండ లోని కాకతీయ వైద్య కళాశాల భవనాలకు 204 కోట్ల 85 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చింది. గత అర్ధరాత్రి నుంచి చేస్తున్న జూనియర్ డాక్టర్ల సమ్మె విరమింపజేసేందుకు వారి ప్రతినిధులతో చర్చలు జరిపిన మీదట ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించారని ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు తెలిపారు.

**PN**

**JAGADISH:**

తమ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ లో చేరిన శాసనసభ్యులను అనర్హులుగా చేయాలని పిర్యాధు చేసేందుకు సంప్రదిస్తుంటే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నుంచి స్పందన లేదని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. దాంతో స్పీకర్ కు, శాసనసభ కార్యదర్శికి ఈ మెయిల్స్, స్పీడ్ పోస్ట్ ద్వారా పిర్యాధులు పంపినట్లు  సూర్యాపేట శాసనసభ్యుడు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో విలేకరులతో చెప్పారు. పలు మార్లు అపాయింట్ కోరినా, ఫోన్ ద్వారా సంప్రదించినా స్పీకర్ నుంచి స్పందన లేదని తెలిపారు. కాగా, నాగేందర్ ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై రేపు విచారణ జరగనుంది.

**SHANKAR**

<u>**దామోదర్ రాజనర్సింహ**</u>

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ , నేలకల్ , రాయికోడు మండలాల పరిధిలో ఏర్పాటు కానున్న జాతీయ ఉత్పాదక మండలి  భూ నిర్వాసితులకు రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిహారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... జాతీయ ఉత్పాదక మండలి ఏర్పాటుతో రెండున్నర లక్షల మంది  కి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ,

మరో లక్ష  20 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ ఉత్పాదక మండలికీ ఇప్పటివరకు 5,000 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని , రాయికోడ్, న్యాల్ కల్, ఝురాసంగం, మండలాల పరిధిలోని 15 గ్రామాలలో మరో 7 వేల ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు.

PTC, SANGAREDDY

**PROTEST:**

గురుకులాల్లో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని జరుపుతున్న ఆందోళనకు మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు మద్దతు ప్రకటించారు. గురుకుల అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభ్యర్థులు మంత్రులు, అధికారులు, చివరికి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆందోళన జరిపినా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా 9 వేల 210 ఉపాధ్యాయ పోస్టులను కేటాయించిందని హరీష్ రావు తెలిపారు.

**PN**

**DRUG DAY:**

ఈరోజు ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినాన్ని పాటిస్తున్నారు.
ఈ సందర్భంగా పలు సమావేశాలు, కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు.
**మాదక ద్రవ్యాల వినియోగం, వాటి అక్రమ రవాణ కోసం కృషి చేయాలన్నది** ఈ సంవత్సరపు ఇతివృత్తం. ఈనెల 12 నుంచి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దేశ వ్యాప్తంగా నశా ముక్త్ భారత్ పక్షోత్సవాన్ని నిర్వహిస్తున్నది. తెలంగాణలో ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. జిల్లాల వారిగా మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు జరిగినట్లు వార్తలందాయి.

**NSD/DESK**

**RALLY-DRUG:**

మంచిర్యాలలో జరిగిన అంతర్జాతీయ మాదక ద్రవ్య వినియోగం అక్రమ రవాణ అవగాహన ర్యాలీలో కలెక్టర్ కుమార్ దీపక్, తదితరులు పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణను అరికట్టేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**PTC, MNCL**

**KMM-DRUG:**

ఖమ్మంలో జరిగిన ర్యాలీని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. మాదక ద్రవ్యాలను నిరోధించి నూతన సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా యువతను కోరారు.

**PTC, KMM**

**<u>ర్యాలీ-కామారెడ్డి</u>**

కామారెడ్డిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా  ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్పీ సింధు శర్మ జెండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

పిటిసి, కామారెడ్డి

**<u>రాజన్న సిరిసిల్ల</u>**

డ్రగ్స్ మహమ్మరిని నిర్ములిద్దామని , భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దామని , డ్రగ్స్ నిర్ములనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాము  లు కావాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా  పోలీసు సూపరింటెండ్  అఖిల్ మహాజన్  పిలుపునిచ్చారు.  జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో  ర్యాలీలు నిర్వహించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

## <u>నిర్మల్</u>

నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె పాల్గొన్నారు.

పిటిసి, నిర్మల్

**MEDIA:**

10 దేశాలకు చెందిన 21 మంది మీడియా ప్రతినిధులు నాలుగు రోజుల పర్యటన కోసం హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన పర్యాటక, సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను వీరు సందర్శిస్తారు. సమాచార, ప్రజా సంబంధాలు, ప్రోటోకోల్ అధికారులు విమానాశ్రయం వద్ద విదేశీ మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. తూర్పు ఆసియా, యూరేషియా, మధ్య ప్రాశ్యం, జార్జియా, అర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్కెమినిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజకిస్తాన్, ఉజ్బెకిస్థాన్, మంగోలియా, కజకిస్థాన్ దేశాలకు చెందిన ఈ మీడియా ప్రతినిధులు గోల్కొండ కోటా, శిల్పారామం, రెడ్డి ల్యాబరేటరీస్, స్కైరూట్ ఏరో స్పేస్ సెంటర్, టి హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటి, తదితర ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ ప్రతినిధుల వెంట విదేశీ దౌత్య కార్యాలయ అధికారులు కూడా ఉన్నారు.

**PN**

## <u>అవార్డులు</u>

తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు 2024 సంవత్సరానికి గాను తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రకటించింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఈరోజు హైదరాబాద్ లో వివరాలు వెల్లడించారు. రాచాలపల్లి బాబు దేవిదాస శర్మ రచించిన 'శ్రీరామాయణోపనిషత్తు', తోట నిర్మలా రాణి 'అద్దం

నా చిరునామా కాదు ', డాక్టర్ పెన్నం ఉపేందర్ రచించిన 'మత్తడి దునికిన కోపుల నీళ్లు ', బండారి రాజ్ కుమార్ రచించిన 'తెలంగాణ కవి ముద్ర', డాక్టర్ పసునూరి రవీందర్ రచించిన 'కండిషన్స్ మొదలైన గ్రంథాలకు పురస్కారాలు అందిస్తారు.

డెస్క్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26th JUNE, 2024**

**SDP : HR**



**LOK SABHA:** Prime Minister Narendra Modi today introduced members of the newly constituted Council of Ministers in the Lok Sabha. Following the election of Lok Sabha Speaker, Modi introduced Union Cabinet Ministers, Ministers of State (Independent Charges), and Ministers of State in the Lower House. Later, Speaker Om Birla recalled the imposition of Emergency on 25th June 1975, stating that the House strongly condemns it. He praised the determination of those who opposed the Emergency, fought against its atrocities, and upheld responsibility of protecting democracy. Birla emphasized that the day would always be remembered as a dark chapter in India’s history. He noted that former Prime Minister Indira Gandhi imposed Emergency, which he described as an attack on Constitution drafted by Baba Saheb Ambedkar. During Birla’s remarks, Congress members protested by raising slogans against government, accusing it of undermining the Constitution. The House also observed a moment of silence in remembrance of those who lost their lives during the Emergency. Later, the House adopted a resolution condemning imposition of Emergency and was adjourned for the day. NSD 15

**PM-OM BIRLA:** Prime Minister Narendra Modi congratulated Om Birla on being elected as the Speaker of the Lok Sabha for the second time. In a social media post, He said the House will benefit greatly from his insights and experience. Modi also extended his best wishes for Birla's tenure ahead.NSD 4

**DRUG DAY:**The world is celebrating International Day Against Drug Abuse and Illicit Trafficking today. Several rallies, activities and campaigns to raise awareness against drug abuse are being organised across the country. The theme of this year is - "The evidence is clear: invest in prevention". To mark International Day against Drug Abuse and Illicit Trafficking, Narcotics Control Bureau- NCB is also observing 'Nasha Mukth Bharat Pakhwada- **नशा मुक्त भारत पखवाड़ा** from 12th June to till today across the country. In Telangana various awareness programmes were organised during the day. Reports have come in from various

districts observing the day by organising walk, awareness programmes , rallies etc. The district administration involved students, youth and others in awareness programmes. NSD/DESK 11



**<u>MEDIA:</u>** As part of a four-day visit, 21 foreign media representatives from 10 countries arrived in Hyderabad today to explore tourist, cultural, industrial, and educational centres that distinguish Telangana. They were welcomed at Rajiv Gandhi International Airport by officials from Information &Public Relations and protocol departments. Prominent media representatives from East Asia, Eurasia, the Middle East region, Georgia, Armenia, Iran, Belarus, Turkmenistan, the Kyrgyz Republic, Tajikistan, Uzbekistan, Mongolia, and Kazakhstan are on a 4-day visit. As part of their tour, media team will visit Golconda Fort, Shilparamam, Dr Reddy's Laboratories, Skyroot Aerospace Centre, T-Hub, the Indian School of Business, and Ramoji Film City. Officials from the Foreign Diplomacy Division of Ministry of External Affairs are participating in this visit. PN 11

**<u>RALLY-DRUG:</u>** A rally was taken out from IB Chowrasta to ZP High School to mark the International Day against Drug Abuse and Illicit Trafficking in Mancherial. Collector Kumar Deepak was the chief guest of the rally. Speaking on the occasion, Deepak said that the district administration was taking a slew of measures to prevent drug abuse and illicit trafficking of girls. PTC/MNCHL 5

**<u>TJUDA:</u>** The State government today accorded administrative sanction for an amount of 204.85 crore rupees to Director of Medical Education for taking up civil works in Osmania Medical College, Hyderabad, Gandhi Medical College, Secunderabad and Kakatiya Medical College in Hanumakonda. The government sanctioned the amount after holding discussions with striking junior doctors, paving the way to call off their stir observed in support of their demands yesterday midnight. Following an assurance given to junior doctors, the State government issued a G.O., according administrative sanction for 204.85 crore rupees, according to Christina Z.Chongthu, Secretary to Government. PN 9

**<u>WEATHER:</u>** Heavy rain is likely to occur at isolated places in KomaramBheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Medchal Malkajgiri, Medak, Kamareddy districts of Telangana tomorrow. The Meteorological Centre said today in its daily weather report that the same situation is likely to prevail in many districts of the State day after. PN 5

**KMM-DRUG:** Commissioner of Police Sunil Dutt has called upon the youth to be anti-drug warriors and play their role in building a new society in the future. He flagged off and participated in a rally marking International Day against Drug Abuse and Illicit Trafficking today. The youth should realise that drugs destroy life and make them hopeless he said. PTC/KMM 5

**JAGADISH:** The Bharat Rashtra Samithi intensified its efforts for disqualification of the defected BRS MLAs in the State Legislative Assembly. Having received no response from Speaker Gaddam Prasad for an appointment, the party sent its complaints against the MLAs who defected to the Speaker as well as the Legislative Secretary by email and also speed post. Speaking to mediapersons in Hyderabad today former Minister and Suryapet MLA G Jagadish Reddy said despite repeated requests for an appointment there was no response from the Speaker. He said despite repeated phone calls there is no response. The former minister said party lodged complaint on disqualification of defected BRS MLAs through email and speed post. He said they have requested Speaker to immediately disqualify all the five BRS MLAs who defected to the Congress. Meanwhile a petition filed by the party in the High Court seeking to direct the Speaker for disqualification of Nagender is posted for hearing for tomorrow. SHANKAR 13

**PROTEST:** Former Minister and Siddipet MLA Harish Rao extended his support to the ongoing protest by candidates for Gurukul teacher posts demanding to fill the Gurukul teachers' posts and fill the backlog. The former minister demanded for an immediate resolution to the candidates' issues. He stated that repeated appeals by the candidates to the Ministers and officers, and even demonstrations at Chief Minister's residence in Jubilee Hills today, have gone unheard. In a statement, Harish Rao said the previous BRS government established numerous Gurukul schools and to address the teachers shortage and enhance educational standards, the previous administration initiated process to fill 9,210 teacher posts in across Telangana.However, the former Minister said the current Congress government mismanaged this initiative. This mismanagement is depriving many qualified candidates of job opportunities," he said. PN 12

**UOH:** The University of Hyderabad has appealed to the protesting students camped at '*Velivada*' advising them to call off the protest and focus on academics for a 'bright future'. The appeal released informed the students that their concerns would be addressed in the executive council scheduled for Friday. The students' are protesting at the University of Hyderabad (UoH) over suspension of five students, including the Union president for protesting against cancellation of *'Sukoon'*, the annual cultural fest, entered its third day today. However, the protesters have accused the administration of spreading lies. An FIR has been registered against the five students. PN

**NEW LS-SPEAKER:** Senior BJP MP Om Birla was today elected as the Speaker of the 18th Lok Sabha. He was elected with voice vote as the opposition which fielded Congress MP K. Suresh for the post, did not press for voting in the House. After his election, Prime Minister Narendra Modi, Leader of Opposition Rahul Gandhi and Parliamentary Affairs Minister Kiren Rijiju escorted Mr. Birla to the chair of the Speaker. Earlier, when the House met this morning, Prime Minister Modi and 12 other NDA leaders moved the motions to elect Mr. Birla as the Speaker. From the Opposition side, Shiv Sena (UBT) leader Arvind Sawant, Supriya Sule of NCP (Sharad Pawar) and Anand Bhadauriya of Samajwadi Party moved motions in favour of Suresh. Birla was also Speaker in the last Lok Sabha.

**HEADLINES**

1. Senior BJP MP Om Birla was today elected as the Speaker of the 18th Lok Sabha.
2. The State government accords administrative sanction for an amount of 204.85 crore rupees to Director of Medical Education. Portesting TJUDA calls off strike.
3. The Bharat Rashtra Samithi intensified its efforts for disqualification of the defected BRS MLAs in the State Legislative Assembly.
4. Today is International Day Against Drug Abuse and Illicit Trafficking . Several awareness programmes held across the State.

**ORDER** -NEW LS SPEAKER - PM OM BIRLA - LOK SABHA — TJUDA - JAGADISH

**BREAK** – PROTEST – DRUG DAY – RALLY DRUG – KMM DRUG – WEATHER – MEDIA – UOH – OTHER ITEMS IF ANY……